

తరగతి గదిలో సెల్ వాడొద్దు

- ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ
- కొన్ని పాఠశాలల్లో నామమాత్రంగా అమలు
- హెచ్ఎంల వద్ద ఉంచాలన్న నిబంధనలు బేఖాతర్
- పిల్లల చదువుపై ప్రభావం పడే అవకాశం
- ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామంటున్న అధికారులు



ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఇకపై తరగతి గదిలో సెల్‌ఫోన్ మాట్లాడడం నిషేధం. ఈ విష యమై విద్యాశాఖ కొద్ది రోజుల క్రితం స్పష్టమైన ఆదే శాలు జారీ చేసింది. తరగతి గదిలో సెల్‌ఫోన్ మా ట్లాడితే చర్యలు ఉంటాయని వెల్లడించింది.

వాంకిడి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల్లోకి ఉపాధ్యాయులు సెల్‌ఫోన్ తీసుకెళ్లకూడదనే నిబంధన అమల్లో ఉంది. తరగతి గదిలోకి వెళ్లే ముందు సెల్‌ఫోన్లను ప్రధానోపాధ్యాయులకు అప్పగించాలని విద్యాశాఖ గతంలోనే ఉత్తర్వులు జారీ చేసింది. కానీ పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధించే సమయంలోనూ వినియోగిస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా విద్యాశాఖ మరోసారి తరగతి గదుల్లో సెల్‌ఫోన్ల వినియోగాన్ని నిషే. దిస్తూ జిల్లా విద్యా శాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. తప్పనిసరిగా అమలు చేయాలని, విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

బోధనకు ఆటంకం..

తరగతి గదిలో ఉపాధ్యాయులు సెల్‌ఫోన్ ఉపయోగించడం వల్ల పాఠశాల సమయం వృథా కావడంతో బోధనకు ఆటంకం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఆపటు విలువైన సమయాన్ని విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుంది. బోధన విషయంపై ఏకాగ్రత కోల్పోతున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను అనుకరిస్తూ ఇంటి వద్ద సెల్‌ఫోన్‌లను ఉపయోగిస్తున్నారు. పూర్తిస్థాయిలో చదువును పక్కనబెట్టి గంటల తరబడి సెల్‌పోన్లకే పరిమితమవుతున్నారు. తద్వారా క్రమశిక్షణ దూరమై, క్రమేపి చదువుల్లో వెనుకబడిపోతున్నారు. మరోవైపు కొందరు ఉపాధ్యాయులు తమ సొంత వ్యాపారాల కోసం పాఠశాల సమయాన్ని వృథా చేస్తున్నారనే ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి.

చర్యలు తీసుకుంటున్నాం..

శివచరణ్‌కుమార్, ఎంఈవో



పాఠశాల సమయంలో సెల్‌ఫోన్లు వినియోగించకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇదివ రకే అన్ని పాఠశాల ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశాం. ఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయుల సమావేశాల్లో సైతం సెల్ ఫోన్‌లను పాఠశాల సమయంలో అవసరం లేని విషయాల్లో వినియోగించకుండా చర్యలు తీసుకుంటున్నాం. పాఠశాలల్లో సెల్ ఫోన్ వినియోగిస్తున్నట్లు మా దృష్టికి వస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం.

విద్యా సంవత్సరం ప్రారంభంలో..

విద్యాశాఖ ఏటా విద్యాసంవత్సరం ప్రారంభంలో తరగతి గదుల్లో సెల్‌ఫోన్ వినియోగాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తోంది. ప్రాథమిక, ప్రథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో బోధించే మేజారిటీ ఉపాధ్యాయులు ఈ నియమాలను క్రమం తప్పకుండా పాటిస్తున్నారు. కొంత మంది మాత్రం నిబంధనలకు తిలోదకాలిస్తూ తరగతి గదుల్లో యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. సెల్‌ఫోన్ వినియోగంపై పాఠశాలలోని ఉపాధ్యాయుల మధ్య వివాదాలు తలెత్తిన సంఘటణలు సైతం ఉన్నాయి. ఉన్నతాధికారులు హెచ్చరించినా కొందరు ఉపాధ్యాయులు తమ పనితీరు మార్చుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సెల్‌ఫోన్ వినియోగంపై ఉన్నతాధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఉపాధ్యాయులు నిబంధనలను పట్టించుకోవడం లేదు. కొందరైతే తరగతి గదుల్లోనే సామాజిక మాధ్యమాలను వాడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

నిబంధనల ప్రకారం..

తాజాగా విద్యాశాఖ నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులు తరగతి గదిలోకి వెళ్లే ముందు సెల్‌ఫోన్‌లను ప్రధానోపాధ్యాయుడి వద్ద భద్రపర్చాలి. ఏదేని అత్యవసరం ఉంటే ప్రధానోపాధ్యాయుడి అనుమతితో మాట్లాడుకునే వీలుంటుంది. తరగతి గదిలో ఉపాధ్యాయులు సెల్‌ఫోన్ వినియోగించినట్లు నిర్ధారణ అయితే ఆయనతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైతం బాధ్యత వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా గజానంద్



బాధ్యతలు స్వీకరిస్తున్న కమిషనర్ గజానంద్

ఆసిఫాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా గజానంద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వార్డులలో పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపడుతామని చెప్పారు. ప్రజల సహకారంతో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన గజానంద్‌ను మున్సిపల్ సిబ్బంది, కార్మికులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి యువరాజ

ఆసిఫాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి యువరాజ అన్నారు. ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడకంతో జీవితాలు నాశనమై భవిష్యత్ లేకుండా పోతుందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యతో పాటు మంచి ఆరోగ్యం కోసం నిత్యం యోగా, వ్యాయమం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యసనాల బారన పడకుండా లక్ష్యం చేరుకునేందుకు క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. అనంతరం పోలీసు మిత్ర కార్యక్రమంలో భాగంగా పట్టణ సీఐ రవీందర్ విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై ప్రొజెక్టర్ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో లీగల్ సెల్ అధికారిణి అంజలీదేవి, ఎస్సై అంజయ్య, ప్రిన్సిపాల్ యాదగిరి, వైస్ ప్రిన్సిపాల్ సంతోష్, అబ్దుల్ రహీం, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, చంద్రశేఖర్, రాజకుమార్, ఉదయ్ కిరణ్, మహేష్, సంతోష్, ప్రేంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవో సిర్పూర్ తాలుకా కార్యవర్గం



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

సిర్పూర్(టి), జూన్ 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్(టీఎన్‌జీవో) సిర్పూర్ తాలుకా కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి సిర్పూర్(టి) ఎస్టీవో కె నందారాం అధ్య క్షతన గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డి దేవేందర్, ఉపాధ్యక్షుడిగా ఎం.శ్రీకాంత్, ఎస్‌కె రేష్మాబాను, ప్రధాన కార్యదర్శిగా కె అర్జున్ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా డి సంజీవ్‌కుమార్, బిమౌనిక, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ప్రదీప్, కోశాధికారిగా ఎస్ తిరుపతి, సభ్యులుగా సీహెచ్ కమలాకర్, బి మధు, కెవిజయ్‌కుమార్, డి సుజాత, వీఖర్ అహ్మద్, స్వర్ణలత, కేశవ్, టి హరికృష్ణ తదితరులను ఎన్నుకున్నారు.

అంబేద్కర్ యువజన సంఘం మండల కార్యవర్గం

వాంకిడి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండల భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గంను గురువారం జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుర్గాజీ, ప్రధాన కార్యదర్శిగా విజయ్ ఎన్నికయ్యారు. సమాజ అధ్యక్షులుగా శ్యాంరావు, లహంజి, రాజేశ్వర్ ఎన్నికయ్యారు.. కార్యక్రమంలో అశోక్, జైరామ్, సందీప్, సునీల్, శ్యాంరావు, దొండుజీ, ప్రతాప్, అరుణ్, రోషన్, శివాజీ, ప్రశాంత్, రాజేశ్వర్, పెంటు, గోపినాథ్, హంసరాజ్ పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని బాపూనగర్‌లోని అరిగెల నివాసంలో గురువారం ఆషాఢమాసం సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్‌రావు పట్టణంలోని కసబ్‌వాడ, బసర్‌వాడ కాలనీలకు చెందిన మహిళలకు గురువారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 100 మంది మహి ళలకు చీరలను పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్‌గౌడ్, వెంకన్న, శ్రీకాంత్, జయరాజ్ పాల్గొన్నారు.

నేడు ఉపాధి హామీ ప్రజావేదిక

ఆసిఫాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఏపీవో మల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా 513 పనులు చేపట్టారని, అందుకు గాను రూ.9.70 కోట్లను కేటాయించారని పేర్కొన్నారు. వారం రోజులుగా గామాల్లో సోషల్ ఆడిట్ బృందం క్షేత్ర స్థాయిలో పనులను పరిశీలించిందని తెలిపారు.

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి



సలుగుపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

బెజ్జూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని సలుగుపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ అన్నారు. గురువారం యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా సలుగుపల్లి గ్రామంలోని పాఠశాల విద్యార్థులచేత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మత్తు పదార్థాలకు బానిస కాకుండా దూరంగా ఉండాలన్నారు. ప్రజలు యువత మత్తు పదార్థాల నిర్మూలన కోసం సంఘటితమై కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాల వాడకంతో జీవితాలు నాశనమై భవిష్యత్ లేకుండా పోతుందన్నారు. ముఖ్యంగా చదువుతున్న విద్యార్థులు వాటి జోలికి పోవద్దన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకుంటూ ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు తిరుపతి, రమేష్, నాయకులు విశ్వేశ్వర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాలను యువత దూరంగా ఉండాలని ఎస్సై కొమురయ్య అన్నారు. ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో గురువారం విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వాడకంతో జీవితాలు నాశనమై భవిష్యత్ లేకుండా పోతుందన్నారు. యువత విద్యతో పాటు మంచి ఆరోగ్యం కోసం వ్యాయమం చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలను నిషేధించాలని, గంజాయి, డ్రగ్స్, గుడుంబా వంటి మత్తు పదార్థాలు వినియోగించకూడదని చింతలమానేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.. కార్యక్రమంలో ఎంఈవో జయ రాజు, ఎస్సై, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

జైనూర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగామ్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని గురువారం ఎంపీవో మోహన్ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామాల్లో పారిశుధ్య నార్వాహణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అపరిశుభ్రత కారణంగా వ్యాధులు వచ్చే ఆవకాశం ఉందన్నారు. గ్రామ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్ర మంలో గ్రామ కార్యదర్శి మనోజ్, మాజీ సర్పంచ్ శావ రావ్, కారోబారి బండ శాంతయ్య ఉన్నారు,

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

కౌటాల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో చదవి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈవో హనుమంతు అన్నారు. వీర్దండి ప్రాథమికోన్నత పాఠశాల, మొగడ్‌దగడ్ ప్రాథమికోన్నత పాఠశాల, బాలెపల్లి ప్రాథమిక పాఠశాలలను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షించారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ సూచనల ప్రకారం ఉండాలన్నారు. అలాగే బేస్ లైన్ టెస్ట్‌ను 30వ తేదీ లోపు పూర్తి చేసి వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి రోజు మధ్యా హ్న భోజనం తినేవారి వివరాలు, విద్యా ర్థుల హాజరు యాప్‌లలో నిర్ధారించిన టైం లోగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా యూరియా అందజేయాలి

వాంకిడి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రైతులను సరిపడా యూరియా అందజేయాలని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు సుచిత్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ఎదుట రైతులతో కలిసి బీజేవైఎం నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సుచిత్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వాంకిడికి ఇప్పటి వరకు కేవలం నాలుగు లారీల యూరియా మాత్రమే పంపించారని అన్నారు. దీని వల్ల రైతులకు సరిపడా యూరియా దొరకడం లేదన్నారు. నిన్నటి వరకు వ్యవసాయాధికారులు ఒక ఎకరానికి రెండు బస్తాల యూరియా అందించారని అన్నారు. గురువారం వ్యాపారులతో సమావేశం నిర్వహించిన అనంతరం ఒక ఎకరానికి ఒకటే బస్తా అందిస్తున్నారని ఆయన తెలిపారు. అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. యూరియా పంపిణీలో రైతులకు అన్యాయం జరగకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బంది పెడితే ఆందోళనల చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి సాహూ మహరాజ్‌కు ఘన నివాళి



ఛత్రపతి సాహూ మహరాజ్ చిత్రపటానికి పూల మాల వేస్తున్న నాయకులు

వాంకిడి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో గురువారం ఛత్రపతి సాహూ మహరాజ్ జయంతి సందర్భంగా బౌద్ధ మహాసభ నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఛత్రపతి సాహూ మహరాజ్ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని చెప్పారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, దుర్గాజీ, జయరాం, విజయ్, సునీల్‌కు మార్, శ్యాంరావు, రోషన్, ప్రతాప్, సందీప్, గోపినాథ్, హంసరాజ్, విలాస్, విఠల్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ధ్రువపత్రాల పరిశీలన

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఎంపికైన అభ్యర్థుల నుంచి 1:3 నిష్పత్తిలో శుక్రవారం ధ్రువపత్రాల పరిశీలన చేపడుతున్నామని జిల్లా విద్యాధికారి యాదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే అభ్యర్థులకు సందేశాలు పంపించినట్లు తెలిపారు.

కలెక్టరేట్ ఏవోకు నివేదిక అందజేత

ఆసిఫాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండలం కోత్మీర్ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల మం జూరు విషయంలో పంచాయతీ కార్యదర్శిపై లబ్ధిదారుల చేసిన ఆరోపణల ఫిర్యాదుల నేపథ్యంలో కార్యదర్శులు వివరాలతో కూడిన నివేదికను గురువారం కలెక్టరేట్ ఏవో కిరణ్‌కు అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు పాల్గొన్నారు.

బెజ్జూరులో కోతులు పట్టివేత



బోన్లలో బంధించిన కోతులు

బెజ్జూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం కోతులను పట్టుకున్నారు. కొద్ది రోజులుగా మండల కేంద్రంలో కోతులు పెద్ద సంఖ్యలో కోతులు ఇళ్లపై సంచరిస్తూ హంగామా చేస్తున్నాయి. పలువురిపై దాడి చేయడంతో గాయాలపాలైన ఘటనలు చోటు చేసుకున్నాయి. కోతుల బెడదను నివారించాలని పలు మార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు. దీంతో కోతుల బెడద నుంచి విముక్తి పొందేం దుకు బెజ్జూరుకు చెందిన శ్రీనివాస్, స్వప్నిల్, శ్రీకాంత్ చొరవ చూపారు. గ్రామస్థుల సహకారంతో చందాలు సేకరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతికి చెందిన కోతులు పట్టేవారికి సమాచారం ఇచ్చారు. దీంతో వారు గురువారం మండల కేంద్రంలో కోతులు పట్టే కార్యక్రమాన్ని చేపడు తున్నారు. కోతులను పట్టుకొని బోన్లలో బంధించి అటవీ ప్రాంతంలో విడిచి పెడుతున్నారు. ఇక కోతుల బెడద తీరనుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా గుంత



రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిపై ఉన్న గుంత

సిర్పూర్(టి), జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బస్టాండు నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గుంతలో నీరు నిలిచింది. దీంతో ఈ రోడ్డు మీదుగా వెళుతున్న వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి గుంతలను పూడ్చి వేసేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వరదొస్తే.. వాగులు దాటేదెట్లా..?

ఉధృతంగా ప్రవహిస్తున్న సాంగ్వీ-కేలి(బి) గ్రామాల మధ్య ఉన్న లో లెవల్ వంతెన(ఫైల్)





అసంపూర్తిగా లక్మాపూర్ వంతెన

- బ్రిడ్జిలు లేక ఏజెన్సీ గ్రామాల ప్రజల ఇబ్బందులు
- ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు, నాయకులు

కెరమెరి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం వచ్చిందంటే చాలు జిల్లాలో వాగులు, కల్వర్టులు ఉప్పొంగితే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తప్పడంలేదు. ఏటా ఏజెన్సీ గ్రామాల ప్రజలు వర్షం పడితే బిక్కుబిక్కుమంటూ కాలం గడపాల్సి వస్తోంది. సరైన రోడ్డుమార్గం లేక వాగులపై బ్రిడ్జీలు నిర్మించక బాహ్య ప్రపంచానికి దూరమవుతున్నారు. అత్యవసర సమయాల్లో వైద్యంకోసం వెళ్లేవారు ఉధృతంగా ప్రవహించే వాగులు దాటలేక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలూ ఉన్నాయి. గర్భిణులను ప్రసవానికి తీసుకెళ్లే సమయాల్లో ఉప్పొంగిన వాగులు దాటలేక వాగు ఒడ్డునే ప్రసవాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. పాముకాటుకు గురైనా, అనారోగ్యంతో ఉన్నా, ఇతర ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు వరద వస్తే వారిని ఆసుపత్రికి చేర్చాలంటే నరకయాతన పడాల్సి వస్తోంది.

● ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని..

ఎన్నేళ్ల నుంచి వాగులపై బ్రిడ్జిలు నిర్మించక పోవడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గిరిజనులు వాగులు దాటాల్సి వస్తోంది. భారీ వర్షాలు కురిస్తే చాలు ఆయా గ్రామాల ప్రజలు అరిగోస పడాల్సిందే. కెరమెరి మం టడలంలో దశాబ్ద కాలం క్రితం ప్రారంభంచిన లక్మాపూర్ వంతెన పనులు పూర్తి కాక పోవడంతో ఏటా వర్షాకాలంలో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాగులు పొంగితే ఆపద సమయంలో సాహసం చేయక తప్పడంలేదు. మండలంలోని అనార్‌పల్లి, లక్మాపూర్ వాగులపై వంతెనలు లేక ఆయా గ్రామాల ప్రజలు పుట్టెడు కష్టాలు పడుతున్నారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు లక్మాపూర్ వాగు ఉప్పొంగి ప్రవహించింది. లక్మాపూర్ గ్రామానికి చెందిన ఓ దంపతులు ఏడాదిన్నర వయస్సు గల కుమారుడికి జ్వరం రావడంతో చికిత్స నిమిత్తం మండల కేంద్రానికి తీసుకెళ్లేందుకు అక్కడికి చేసుకున్నారు. కానీ వర్షాలకు లక్మాపూర్ వాగు ఆ సమయంలో ఉధృతంగా ప్రవహిస్తోంది. చేదేమిలేక ప్రమాదంఅని తెలిసినప్పటికీ తన కుమారుడిని చేతిలో పైకి ఎత్తి పట్టుకుని నిండుగా ప్రవహిస్తున్న వాగును దాటుతూ మండల కేంద్రానికి చేరుకుని చికిత్స అందించారు. అలాగే మరోవ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతడిని ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించే క్రమంలో గ్రామంలోని యువకులు అతడిని మంచంపై పడు కోబెట్టి వాగు దాటించిన సంఘటనలు ఉన్నాయి.

● నిలిచిపోతున్న రాకపోకలు..

భారీ వర్షాలు కురిసి వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తే లక్మాపూర్, అనార్‌పల్లి గ్రామాల సమీపంలో వాగు అవతలివైపు ఉన్న కరంజీవాడ, పెద్దకరంజివాడ, జక్కాపూర్, బోరిలాల్‌గూడ, ఆండ్‌గూడ, శంకర్‌లొద్ది తదితర గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రాలేక పోతున్నారు. ఆయాగ్రామాల ప్రజలు ప్రతి నిత్యం వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తారు. ఆదివారం జరిగే వారసంతకు వచ్చి నిత్యావసర సరుకులు కొనుగోలు చేస్తారు. కానీ వాగులపై వంతెన నిర్మాణం చేపట్టక పోవడంతో వారికి రోజులతరబడి మండల కేంద్రంతో సంబంధాలు తెగిపోయి అవస్థలు పడాల్సిన పరిస్థితినెలకొంది. దీంతో పాటు మండలం లోని సాంగ్వీ, కేలి(బి)గ్రామాల మధ్యలో లెవల్ వంతె నలు ఉండడంతో వంతెన అవతలి వైపున ఉన్న కేలి(బి), కేలి(కె), పరస్‌వాడ, గౌరి, లెండిగూడ, బోలాపటార్‌తో పాటు ఇందిరానగర్, ఖైరి, ఆగర్‌వాడ, ఇందాపూర్ తదితర గ్రామాలతో పాటు మహారాష్ట్రలోని జివితి గ్రామాల ప్రజలు గంటల తరబడి వరదఉధృతి తగ్గేవరకు వేచిఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారులు, ప్రజాప్రతి నిధులు స్పందించి వాగులపై వంతెనలు, లోలెవల్ వంతెనలు ఉన్నచోట హైలెవల్ వంతెనలు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నాం

రహీముద్దీన్, సిర్పూర్(టి) తహసీల్దార్



ఆంధ్రజ్యోతి: భూ భారతి రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. సమస్యల పరిష్కారానికి ఏం చర్యలు తీసుకుంటారు?

తహసీల్దార్: భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన 207 దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నాం. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తాం.

ఆంధ్రజ్యోతి: ధరణికి, భూ భారతికి ఏమి తేడా ఉంది?

తహసీల్దార్: ధరణిలో రిజిస్ట్రేషన్ అయిన భూమికి మ్యాప్ ఉండేది కాదు. భూ భారతిలో రిజిస్ట్రేషన్ అయిన భూమి పాసు బుక్‌లో మ్యాప్ నూతనంగా అమలు చేసే అవకాశం ప్రభుత్వం కల్పించింది. దీంతో రైతుకు భూ విక్రయాలు సులువుగా ఉంటుంది.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: రాయితీ బియ్యం మూడు నెలలకు సంబంధించి సరఫరా పూర్తి చేశారా?

తహసీల్దార్: వర్షాకాలంలో మూడు నెలల బియ్యం సరఫరా ప్రక్రియ దాదాపుగా పూర్తైంది. దీని కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. బియ్యంను అక్రమ రవాణా చేస్తే, ఇతరులకు అమ్మితే సంబంధిత రేషన్ కార్డును రద్దు చేసి వారిపై చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తాం.

ఆంధ్రజ్యోతి: సర్టిఫికెట్ల జారీలో ఆలస్యమవుతుందన్న విమర్శలు ఉన్నాయి. దీని కోసం తీసుకుంటున్న చర్యలు ఏంటి?

తహసీల్దార్: ప్రజలు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి సర్టిఫికెట్‌ను సిబ్బంది పరిశీలించి లబ్ధిదారులకు గడువులో విచారణ జరిపి అందజేస్తున్నాం. మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని రాని యెడల నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదిస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం.

- సిర్పూర్(టి), ఆంధ్రజ్యోతి

మానవ అక్రమ రవాణా కేసులో కానిస్టేబుల్ డిస్మిస్

ఆసిఫాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మానవ అక్రమ రవాణా కేసులో నిందితుడైన పోలీసు కానిస్టేబుల్ కామేరి హరిదాస్‌ను పోలీసు విధుల నుంచి శాశ్వతంగా డిస్మిస్ చేసినట్లు ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. స్థానికంగా గురువారం ఎస్పీ మాట్లాడారు. నిందితుడిపై ఇప్పటికే మూడు మానవ అక్రమ రవాణా కేసులు నమోదైనట్లు ఆయన తెలిపారు. 2019లో తిర్యాణిలో ఒక గిరిజన మహిళను మధ్యప్రదేశ్‌కు విక్రయించిన కేసులో ఏ3గా ఉన్నాడని చెప్పారు. 2025లో ఆదివాసీ మహిళను ఇద్దరి మధ్యవర్తుల సహకారంతో మధ్యప్రదేశ్‌కు విక్రయించాడని తెలిపారు. ఈ కేసులో తొమ్మిది మంది నిందితులలో ఏ5గా ఉన్నాడని అన్నారు. ఈనెల 11న వెలుగు చూసిన మూడో కేసులో మధ్యప్రదేశ్‌కు విక్రయించిన మహిళ ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం కామేరి హరిదాస్ ఏ1గా ఉన్నాడన్నారు. నిందితుడు హరిదాస్‌ను ఈనెల 16న ఆసిఫాబాద్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారని తెలిపారు. నిందితుడు ఆసిఫాబాద్ పట్టణంలోని న్యూరాజంపేట కాలనీలో నివాసం ఉంటున్నాడన్నాడు. నిందితుడు 2022 నుంచి పోలీసుశాఖలో విధులకు గైర్హాజర వుతున్నాడని తెలిపారు. మూడు మాన వ అక్రమ రవాణా కేసులలో నిందితుడిగా ఉన్నందున విచారణ అనంతరం కానిస్టేబుల్ హరిదాస్‌ను పోలీసు విధుల నుంచి శాశ్వతంగా తొలగించినట్లు ఎస్పీ తెలిపారు.

హైవేపై అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

- రెండు లారీలు ఢీకొని ఒకరి మృతి ● మరొకరికి గాయాలు



శ్రీనివాస్(ఫైల్)

లక్సెట్టిపేట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): లక్సెట్టిపేట మంచిర్యాల ఎస్‌హెచ్ 63పై బుధవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొనడంతో కాసిపేట మండలం పల్లంగూడ గ్రామానికి చెందిన తాళ్లపల్లి శ్రీనివాస్(52) అనే సిమెంట్ లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుని అక్కడికక్కడే చనిపాయాడు. నడి రోడ్డుపై ప్రమాదం జరగడంతో సుమారు 3గంటల పాటు రోడ్డుపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. లక్సెట్టిపేట పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం దేవాపూర్ నుంచి మహారాష్ట్రలోని నాందేడ్ వైపు వెళ్తున్న సిమెంట్ లోడ్ ట్యాంకర్‌ను లక్సెట్టిపేట నుంచి మంచిర్యాల వైపు సంతూర్ సబ్బుల లోడ్‌తో వస్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. ఈప్రమాదంలో సిమెంట్ ట్యాంకర్ లారీ డ్రైవర్ శ్రీనివాస్ క్యాబిన్‌లో ఇర్కుని మృతి చెందాడు. డ్రైవర్ శ్రీనివాస్‌ను లారీలోంచి తీయడానికి పోలీసులు సుమారు గంట పాటు ప్రయత్నం చేసిన విఫలం కావడంతో సీఐ రమణమూర్తి, ఎస్సై సురేష్ రెండు క్రేన్‌లు, రెండు జేసీబీలను తెప్పించి మృతదేహాన్ని అర్ధరాత్రే బయటకు తీసి లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన సంతూర్ లోడ్‌తో ఉన్న వాహన డ్రైవర్ గాయాలు కావడంతో మంచిర్యాల ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. మృతి చెందిన శ్రీనివాస్‌కు భార్య కూతురు, కుమారుడు ఉన్నారు. భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నాడు.

సబ్బుల కోసం జనం ఆరాటం

ఇటిక్యాల రహదారిపై అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు లారీలు నుజ్జునుజ్జు అయ్యాయి. ఈప్రమాదంలో ఒక లారీ సంతూర్ సబ్బుల లోడ్‌తో ఉండటంతో తెల్లవారగానే రోడ్డుపైకి వచ్చిన జనం సబ్బుల కోసం ఎగబడ్డారు. రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెంది మరొకరు గాయపడి రెండు కుటుంబాలు పుట్టెడు దుఃఖంలో ఉంటే మానవత్వం మరిచిన మనుషులు కొంతమంది సబ్బుల కోసం ఆరాటపడుతూ ఒకరిపై ఒకరు ఎగబడి కాటన్లకు కాటన్లను బైక్‌లపై అక్కడి నుంచి తరలించే పనిలో పడ్డారు. ఈతతంగం చూస్తున్న కొంత మంది జనాలు వీడియోలు, ఫోటోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు.

పల్లంగూడలో విషాదం

కాసిపేట,(ఆంధ్రజ్యోతి): లక్సెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల వద్ద గురువారం తెల్లవారు జామున ఎదురెదురుగా లారీలు ఢీకొన్న ఘటనలో పల్లంగూడకు చెందిన లారీ డ్రైవర్ తాళ్లపల్లి శ్రీనివాస్(46) అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో పల్లంగూడలో తీవ్ర విషాదం నెలకొంది. శ్రీని వాస్ కొంతకాలంగా లారీ డ్రైవర్(ట్యాంకర్)గా పని చేస్తున్నాడు. గురువారం సాయంత్రం సిమెంట్ లోడ్‌తో దేవాపూర్ నుంచి బయలు దేరి ఇటిక్యాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలిచి వేసింది. లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అ నంతరం కుటుంబ సభ్యులు, బంధువులు పల్లంగూడలో అంత్యక్రియలు నిర్వహించారు.

అర్హులకే సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకే అందేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం రాష్ట్ర ఆబ్కారీ, మద్య నిషేధ, పర్యాటక శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ఉమ్మడి జిల్లాలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సంద ర్భంగా కుమరం భీం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను అధికార యంత్రాంగం సమన్వయంతో అమలు చేస్తూ ప్రతి లబ్ధిదారుడికి పథకం ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గృహ జ్యోతి పథకంలో జిల్లాలో అర్హత గల లబ్ధిదారులు 75,476 మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి పొందుతున్నారని చెప్పారు. అర్హత గల వారు ఎవరైనా ఉన్నట్లయితే దరఖాస్తులను పరిశీలిస్తున్నామని తెలిపారు. భూ భారతి చట్టంలో భాగంగా జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో నాలుగు వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలనకు బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామని చెప్పా రు. సీఎంఆర్ సమస్యల వల్ల జిల్లాలో 10 వేల టన్నుల ధాన్యాన్ని పెద్దపల్లికి పంపించామని తెలిపారు. జిల్లాలో కొన్ని ఇందిరమ్మ ఇళ్ల కర్ ఏరియాలో ఉండడంతో అటవీ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో నకిలీ, నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయం, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పా టు చేసి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా 4.99 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. జిల్లాలోని జోడేఘాట్‌లో జలపాతాలు ఉన్నా యని, డీపీఆర్ తయారు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని సమీకృత జిల్లా కలెక్టరే ట్‌లో అదనపు బృందాలను ఏర్పాటు చేస్తున్నా మని చెప్పారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయి సమావేశంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేకానంద, ఎంపీ నగేష్, ఆసిఫాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు వెంకటేష్ దోత్రే, కుమార్ దీపక్, రాజర్షి, అభిలాష అభినవ్, ఎమ్మెల్సీ దం డె విఠల్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, వినోద్, పాయ ల్ శంకర్, మహేశ్వర్‌రెడ్డి, బొజ్జుపటేల్, అనీల్‌జాదవ్, రామారావుపటేల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు

జైపూర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఇందారం చెక్‌పోస్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైనట్లు జైపూర్ ఎస్‌ఐ శ్రీధర్ పేర్కొన్నారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న జాదవ్ సూర్యకుమార్ (30) బుధవారం రాత్రి విధులు ముగించుకుని తన బుల్లెట్ బైక్‌పై పిల్లి వెంకటేష్ అనే ఏఆర్ కానిస్టేబుల్‌ను తీసుకుని మందమర్రికి బయల్దేరాడు. ఇందారం చెక్‌పోస్టు సమీపంలో అడవి జంతువు అడ్డం రావడంతో దాన్ని తప్పించబోయి అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న కానుగు చెట్టుకు ఢీకొనడంతో జాదవ్ సూర్యకుమార్ తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ వెనకాల కూర్చున్న పిల్లి వెంకటేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వెంకటేష్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సూర్యకుమార్ భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు రెఫరీగా అరవింద్



అరవింద్

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): గుజరాత్‌లో ఈ నెల 28 నుంచి జూలై 3వ తేదీ వరకు నిర్వహించే హెచ్‌ఎఫ్‌ఐ 54వ సీనియర్ మహిళా హ్యాండ్‌బాల్ పోటీలకు రెఫరీగా తెలంగాణ రాష్ట్రం నుంచి తెలంగాణ గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో కోచ్‌గా సేవలు అందిస్తున్న సునర్కర్ అరవింద్ ఎంపికైన ట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బా ల్ అసోసియేషన్ అధ్యక్షుడు గోనె శ్యాంసుం దర్‌రావు, ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా అరవింద్‌ను జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఇన్‌చార్జి అధ్యక్షుడు మల్లికార్జున్‌యాదవ్, డీవైఎస్‌వో రమాదేవి, అసోసియేషన్ కోశాధికారి రమే ష్, స్పోర్ట్స్ ఆఫీసర్ మీనారెడ్డి, కోచ్‌లు రాజ లింగు, సాయి, సాగర్, తిరుమల, రవితో పాటు క్రీడాకారులు అభినందించారు.

లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి



మంజూరు పత్రాలు అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య

సిర్పూర్(టి), జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు సద్విని యోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య అన్నారు. మండలంలోని అచ్చెల్లి, చింతకుంట, హీరాపూర్, చుచ్చుపల్లి గ్రామాల్లో లబ్ధిదారులకు గురువారం ఇళ్ల మంజూరు ధ్రువపత్రాలను ఆయన అంద జేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని చెప్పారు. దళారులను నమ్మకుండా నేరుగా పనులు చేసుకోవాలన్నారు. అనంతరం పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సమీర్, నాయకుడు తిరుపతి పాల్గొన్నారు.



నర్సరీల అభివృద్ధికి కృషి



రమణారెడ్డిని సన్మానిస్తున్న జీఎం దేవేందర్

మందమర్రి టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మందమర్రి ఏరియాలో ఫారెస్టు అధికారిగా పని చేసిన రమణారెడ్డి నర్సరీల అభివృద్ధికి కృషి చేశారని మందమర్రి జీఎం దేవేందర్ అన్నారు. జీఎం కార్యాలయంలో కొత్తగూడెంకు బదిలీపై వెళ్తున్న రమణారెడ్డికి గురువారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ మందమర్రిలో పర్యావరణ పరిరక్షణతో పాటు ఫారెస్టుల అభివృద్ధి, నర్సరీల ఏర్పాటులో ఆయన ప్రణాళికాబద్ధంగా పని చేశారని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం విజయ్‌ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఇతర డిపార్టుమెంట్ల హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

సింగరేణి యాజమాన్యం నికర లాభాలను ప్రకటించాలి



మాట్లాడుతున్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి

రెబ్బెన, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నికర లాభాలను వెంటనే ప్రకటించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి డిమాండ్ చేశారు. బెల్లంపల్లి ఏరియా ఖైరిగూడ ఓపెన్ కాస్టులో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ద్వారా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల నుంచి 35 శాతం కార్మికులకు చెల్లించాలని కోరారు. సింగరేణి యాజమాన్యం విజిలెన్స్ పేరిట కార్మికులను వేధించడం మానుకోవాలన్నారు. మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, దరవాత్ మంగీలాల్‌తో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందనున్న అధికారికి సన్మానం

శ్రీరాంపూర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): జీఎం(ఆర్ అండ్ డీ)గా కార్పొరేట్ కార్యాలయంలో పనిచేస్తూ ఈ నెల 30న పదవీ విరమణ పొందనున్న ఆర్. నారాయణరావును శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, సంస్థలో వివిధ హోదాల్లో 42 ఏళ్ల 5 నెలల సుదీర్ఘ కాలం పాటు సంస్థ అభివృద్ధికి నారాయణరావు తన సేవలందించారని కొనియాడారు. ఆయన సేవలు అభినందనీయమన్నారు. ఉద్యోగులు నారాయణరావును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఓ టు జీఎం సత్యనారాయణ, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, ఏజెంట్లు రాజేందర్, శ్రీధర్, రవికుమార్, ఇందారం, శ్రీరాంపూర్ ఓసీపీల పీవోలు ఏవీ రెడ్డి, వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి పాల్గొన్నారు.

ప్రమాద రహిత ఉత్పత్తి సాధించాలి

మందమర్రి టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగులు ప్రమాద రహిత ఉత్పత్తి సాధించాలని జీఎం ఆర్ అండ్ డీ కార్పొరేట్ నారాయణరావు అన్నారు. జీఎం కార్యాలయంలో గురు వారం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ లాభాల్లో ఉండేలా ఉద్యోగులు పాటుపడాలని చెప్పారు. సంస్థలో ప్రమధ రహిత ఉత్పత్తి ప్రధాన లక్ష్యంగా ఉద్యోగులకు రక్షణపై అవగాహన కల్పిం చాలన్నారు. కాగా ఈ నెల 30న పదవీ విర మణ పొందుతున్న సందర్భంగా ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఎస్‌ఈ ఐఈడీ కిరణ్‌కుమార్, డీజీఎం ఎఫ్అండ్ఏ ఆర్‌వీకే ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళన



ఆందోళన చేస్తున్న ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు

రెబ్బెన, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఏరియా వర్క్‌షాప్‌లో ప్రైవేటు కాంట్రాక్టు టెండరు విధానం రద్దు చేయాలని ఏరియా వర్క్‌షాప్ కార్మికులు గురువారం గేట్ ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా గోలేటి ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఉపాధ్యక్షుడుబయ్య మొగిలి, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ బెల్లంపల్లి ఏరియాలో ఎలక్ట్రిషియన్ల కొరత ఉందని యాజమాన్యం కాంట్రాక్టు టెండరు విధానం ద్వారా నియమించడం సరి కాదన్నారు. ఈ విధానాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ఆనంద్, మారం శ్రీనివాస్, అబ్దుల్ వసీం, పుట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ రికవరీ ఎప్పుడు..?

(5వ పేజీ తరువాయి)

అలసత్వం వహించిన 19 మిల్లులకు రూ. 51 కోట్లు జరిమానా విధించారు. మళ్లీ 2022-23లో ఖరీఫ్ సీజన్‌కు చెందిన సీఎంఆర్ సకాలంలో అప్పగించని 20 మంది మిల్లర్లపై కేసులు నమోదయ్యాయి. 2023-34 రబీ, వానా కాలం సీజన్లకు సంబంధించి సంబంధించి 42 శాతమే బియ్యం అప్పగించారు. బియ్యం ఇవ్వని మిల్లులకు జరిమానా, వడ్డీ కలిపి చెల్లించాలంటూ ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో ధాన్యం విలువకు వడ్డీతో సహా లెక్కలు గట్టి వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ చాలా మంది మిల్లర్లు మొండి కేస్తుండటంతో వారి కుటుంబ సభ్యుల పేరిట ఉన్న స్థిరాస్థులను సైతం జప్తు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా 2023-24 రబీ సీజన్‌కు సంబంధించి 84 శాతం సీఎంఆర్ రికవరీ కాగా, 2024-25 ఖరీఫ్ సీజన్‌లో 61 శాతం, 2024-25 రబీ సీజన్‌లో 10 శాతం మేర సీఎంఆర్ రకవరీ జరిగింది.

కఠిన చర్యలకూ అవకాశం...

సీఎంఆర్‌కు సంబంధించిన ధాన్యం బకాయిలు ఉన్న మిల్లర్లపై కఠిన చర్యలకూ ప్రభుత్వం సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. రూ. కోట్లలో బకాయిలు ఉన్న మిల్లులపై ఇప్పటికే పలు రకాల చర్యలు చేపట్టగా, అవసరమైన పక్షంలో ఈడీ (డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్) విచారణ కూడా జరిపించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది మిల్లర్ల బకాయిలు పేరుకుపోవడంతో ఎలాగైనా రికవరీకి సిద్ధపడుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం యోచిస్తున్న విధంగా ఈడీ రంగంలోకి దిగితే బియ్యం పక్కదారి విషయమేగాక, మిల్లర్ల ఆస్తిపాస్తులపైనా విచారణ లోతుగా జరిగే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో కొందరు మిల్లర్లు అప్రమత్తమై బకాయిలు చెల్లిస్తుండగా, మిగతా వారు కూడా దారిలోకి వస్తారనే భావనలో అధికారులు ఉన్నారు. అయితే రూ. కోట్లలో బకాయిలున్న మిల్లర్లు మాత్రం ప్రజా ప్రతినిధుల అండదండలతో ఎగనామం పెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

ఇందన్‌పల్లి ఎఫ్‌ఆర్‌వోగా శ్రీధరాచారి

జన్నారం,జూన్26(ఆంధ్రజ్యోతి): కవ్వాల్‌టైగర్‌జోన్‌లోని జన్నారం డివిజన్‌లో గల ఇందన్‌పల్లి రేంజ్ అధికారి శ్రీదరాచారిని నియమిస్తూ రాష్ట్ర చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు అధికారి సువర్ణ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంధన్‌పల్లిలో ఎఫ్‌ఆర్‌వోగా విధులు నిర్వహిస్తున్న కారం శ్రీనివాస్‌ను జిల్లా ఫారెస్టు టాస్క్‌ఫోర్స్ రేంజ్ అధికారిగా బదిలీ చేశారు. ఈ మేరకు రెబ్బెన మండలం మోతుగూడ డిప్యూటి రేంజ్ అధికారిగా విధులు నిర్వహించే శ్రీధరాచారి ఇందన్‌పల్లి రేంజ్ అధికారిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

'ప్రభుత్వ పాఠశాలలపై కాంగ్రెస్ చిన్నచూపు'

వేమనపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను చిన్న చూపు చూస్తుందని, మౌలిక సదుపాయాలను కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని వేమనపల్లి, నీల్వాయి, గొర్లపల్లి పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేదని, మెతుకులుగా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీల్వాయి హైస్కూల్ లో 177 మందికి సరైన టాయిలెట్లు లేవని, తాగడానికి రక్షిత మంచి నీరు లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ బడులను గాలికి ఒదిలేసి కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాల్లో మెరుగైన కల్పించామన్నారు. వెంటనే పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలని లేకుంటే ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రాజలింగు, నాయకులు మధు, పవన్, ప్రసాద్, సమీర్, శ్రీకాంత్, రవి, అజయ్ పాల్గొన్నారు.

వితంతువులకు ఎన్‌ఎఫ్‌బీఎస్‌తో భరోసా

కుటుంబ పెద్ద మరణిస్తే రూ 20వేల ఆర్థిక సాయం

దండేపల్లి జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ (ఎన్.ఎఫ్.బీ.ఎస్) పథకం పున ప్రారంభమైంది. ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో ఇంటి పెద్ద మరణిస్తే రూ. 20వేల ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ల క్రితం జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని (ఎన్.ఎఫ్.బీ.ఎస్) ప్రవేశపెట్టింది. వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రూపొందించిన ఈపథకం కొవిడ్ సమయంలో నిలిచిపోయింది. ఇప్పుడు అర్హులైన వారు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న వితంతువుల జాబితాను విచారణ చేసి ఎంపిక చేసేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు.

● ఈ పథకానికి వీరే అర్హులు..

దారిద్ర్యరేఖకు దిగువ కుటుంబానికి చెంది ఉండాలి. కుటుంబ పెద్ద మృతి చెంది రెండేళ్లలోపు అయి ఉండాలి. వితంతువులు తమ దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయాల్లో సమర్పించాలి.

దరఖాస్తులో వితంతువు, ఆమె కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డులు, భర్త మరణ ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, బ్యాంకు పాసుబుక్, పాస్‌ఫోటో, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జత చేసి దరఖాస్తు అందించాలి. 59 ఏళ్లకు పైబడిన వితంతువులు, ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలు, దళితబంధు, రైతు బీమా, గీత కార్మిక నష్ట పరిహారం అందుకున్న కుటుంబాల నుంచి లబ్ధి పొందినవారు ఈ పథఖానికి అనర్హులు..

డీడీఎన్ అర్చకులకు సంక్షేమనిధి



- అర్చక ఉద్యోగుల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి
- ట్రస్టు ద్వారా పది రకాల ప్రయోజనాలు
- పట్టణ పరిధిలోని చిన్న దేవాలయాలకు డీడీఎన్ అమలు చేయాలి
- అభ్యర్థిస్తున్న అనువంశిక అర్చకులు

కాసిపేట, జూన్26 (ఆంధ్రజ్యోతి): ఆలయాల్లో పని చేసే రెగ్యులర్ అర్చకులు, ఉద్యోగులతో పాటు దూపదీప నైవేద్య పథకం పరిధిలోని అర్చకులకు సైతం దేవాదాయ, ధర్మాదాయ సంక్షేమ నిధి నుంచి ఆర్థిక సాయం అందించనుంది. సంక్షేమ నిధి వర్తింపులో ప్రభుత్వం కొన్ని సడలింపులిచ్చి ఆర్థిక సాయాన్ని పెంచింది. దీని వల్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అర్చకులు, ఉద్యోగులు 86 మంది ఉండగా దూపదీప నైవేద్య అర్చకులకు లబ్ధి చేకూరనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. సంక్షేమ నిధి ద్వారా అర్చక ఉద్యోగులకు డీడీఎన్ అర్చకులకు ఆర్థిక ప్రయోజనాలు, సమాజిక భద్రత కల్పించే లక్ష్యంగా విధి విధానాలను ప్రకటించింది. పదవి విరమణ పొందిన తరువాత అందే ప్రయోజనాలను సైతం పెంచడం విశేషం. ఈ ప్రయోజనాలు అర్చక ఉద్యోగుల సేవాకాల ఆధారంగా అందుతాయి. మెడికల్ రీయింబర్స్‌మెంట్, వివాహపథకం, ఉపనయనం, ఇంటి నిర్మాణం, మరమ్మతులు, విద్యా తదితర అంశాల్లో లబ్ధి జరుగుతుంది.

ట్రస్టు ద్వారా అందే ప్రయోజనాలు...

రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆలయ అర్చక ఉద్యోగుల ప్రయోజనాల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసింది. ఈ ట్రస్టు ద్వారా పదిరకాల ప్రయోజనాలు అమలులో ఉన్నాయి. అర్చక ఉద్యోగులకు రిటైర్డ్‌మెంట్ గ్రాట్యూటీ (మరణానంతరం) 20ఏళ్లకు పైగా సేవలందించే వారైతే 8లక్షలు, 15నుంచి 20ఏళ్ల మధ్య సర్వీసు కలిగిన వారికి రూ. 6లక్షలు, పది నుంచి 15 ఏళ్ల సర్వీసు ఉంటే నాలుగు లక్షలు, పదేళ్ల కనీస స ర్వీసు పూర్తికాకముందే మృతి చెందితే రూపాయలు రెండులక్షలు చెల్లిస్తారు. అలాగే దూపదీప నివేదిన పథకం అర్చకులకు మరణానంతరం గ్ర్యాట్యూటీ రూపంలో సర్వీసు ఆధారంగా నాలుగు లక్షల రూపాయలు, మూడు లక్షలు, లక్ష రూపాయలు అందుతాయి. మెడికల్ రీయింబర్స్‌మెంట్ గ్రాంట్ కింద మెడికల్ బోర్డు సిఫారసుతో గరిష్ఠంగా రెండు లక్షలు అందించనున్నారు. వివాహ పథకం కింద రెగ్యులర్ ఉద్యోగులు కన్సల్‌డేటెడ్ దూపదీప నివేదన అర్చకులకు 1,01,116 అందిస్తారు. రెగ్యులర్ ఉద్యోగులకైతే రుణంగా రెండు లక్షలు, మహిళ ఉద్యోగితో పాటు ఆమె కుమార్తె సోదరి వివాహానికి లక్ష 25వేలు అందిస్తారు. ఉపనయం గ్రాంటు కింద 50 వేలు అందించనున్నారు. మరణానంతరం వృత్తి రీత్య రూ.50వేలు, అంతిమ సంస్కారాలకు 30వేలు అందిస్తారు. ఇంటి నిర్మాణానికి రూ. 50వేలు, రెగ్యులర్ ఉద్యోగులకైతే 4లక్షల మేర బ్యాంక్ రుణంపై వడ్డీ మొత్తం ఐదేళ్ల వరకు చెల్లిస్తారు. విద్యా పథకం ద్వారా గ్రాడ్యుయేషన్ పీజీ, పీహెచ్‌డీ కోర్సులకు ఏటా 35వేలు రీయంబర్స్‌మెంట్ చేస్తారు. దివ్యాంగులైన ఉద్యోగులకు కనీసం ఐదు నుంచి పదేళ్ల సర్వీసు పూర్తయితే రూ. లక్ష, పదేళ్లకుపైగా సర్వీసు ఉంటే రూ.2 లక్షలు అందిస్తారు.

ప్రస్తుతం చిన్న ఆలయాలకే డీడీఎన్ వర్తింపు...

దూపదీప నైవేద్య పథకం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోని ఆదాయం లేని చిన్న దేవాలయాలకు మాత్రమే వర్తిస్తుంది. ఎంపిక చేసిన ఇలాంటి గుళ్లకు ఈపథకం కింద అర్చకుడికి నెలకు పదివేల చొప్పున గౌరవవేతనం ప్రభుత్వం అందజేస్తుంది. ఇందులో 6వేలు అర్చకుడికి గౌరవ వేతనం కాగా రూ.4వేలు దూపదీప నైవేద్యఖర్చులకు ఉపయోగించాలి. ఉమ్మడి జిల్లాలో మొదటి రెండో విడత కింద 729ఆలయాలను డీడీఎన్ పరిధిలోకి తీసుకొచ్చారు. అయితే పట్టణ ప్రాంతాల్లో ఎలాంటి ఆదాయం లేని నిర్జీవవ్యవస్థలో ఉన్న చిన్నచిన్న దేవాలయాలు అనేకం ఉన్నాయి. వీటిలో వంశపారంపర్యంగా వచ్చే ఆలయాలుకూడ ఉన్నాయి. వీటిని వంశ పారంపర్య అర్చకులే నిర్వహిస్తున్నారు. పట్టణ పరిధిలో ఉన్నప్పటికీ వీటికి ఆదాయం అంతంత మాత్రమే అనేక ఏళ్లుగా అర్చకులు వీటిలో పూజలు చేస్తున్నారు. ఆదాయం లేకపోవడంతో సొంత ఖర్చులతోనే నిర్వహించాల్సి వస్తోంది. పైగా ఈ ఆలయాలన్ని అత్యంత ప్రాచీనమైనవి కావడం వల్ల మరమ్మతులు లేక శిథిలావస్థకు చేరుకున్నాయి. అర్బన్ పరిధిలో ఉండడంతో వీటికి డీడీఎన్ వర్తించడం లేదు. పట్టణ ప్రాంతాల్లో ఎలాంటి ఆలనా పాలన లేని చిన్న దేవాలయాలలో సైతం గుర్తించి దూపదీప నివేదిన పథకం కింద పరిధిలోకి తీసుకురావాలని అర్చకులు కోరుతున్నారు.

జూలై 2న ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

మంచిర్యాలక్రైం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలను జులై 2వ తేదీన ఆర్యవైశ్య భవనంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఎన్నికలు 12 గంటల వరకు నామినేషన్లు స్వీకరించి 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 6వ తేదీన పోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

వేలాలలో గిరి ప్రదక్షణ

జైపూర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వేలాల గుట్టపై వెలిసిన గట్టు మల్లన్న స్వామి ఆలయం వద్ద గురువారం భక్తి శ్రద్ధలతో గిరి ప్రదక్షణ నిర్వహించారు. ఈ గిరి ప్రదక్షణకు హైద్రాబాద్‌లోని చిలుకూరి శివాలయం అర్చకుడు శ్రీహంత్ హాజరు కాగా గిరి ప్రదక్షణ నిర్వ హించారు.

టెంట్‌హౌజ్ కార్యవర్గం

జన్నారం, జూన్26 (ఆంధ్రజ్యోతి): మండల టెంట్‌హౌజ్ కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పర్ల శంకర్, గౌరవ అధ్యక్షులుగా సదన్న, ప్రధాన కార్యదర్శిగా సాయికుమార్, కోశాధికారిగా నిమిషకవి రాజేందర్, ఉపాధ్యక్షులుగా కందుల రాజేందర్, సామాన్ల లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శులుగా సంఘ అంజిత్, తాటి రాజేశ్, సభ్యులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

నోట్ బుక్కులు పంపిణీ

హాజీపూర్, జూన్26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాబానగర్‌లో మండల పరిషత్ ఉచిత పాఠశాలలో గురువారం ఎంఈవో తిరుపతిరెడ్డి విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యా సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు నోటుబుక్కులు ఉచితంగా అందిస్తుందని తెలిపారు. హెచ్‌ఎం వెంకటేశ్, ఉపాధ్యాయురాలు సంగీతలు పాల్గొన్నారు.

తాత్కాలిక మరమ్మతులు చేసి కష్టాలు తీరుస్తాం

చెన్నూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : వారం రోజుల్లో రోడ్డు పనులను ప్రారంభించకపోతే తాత్కాలిక మరమ్మతులు చేసి ప్రజల కష్టాలను తీరుస్తామని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ అన్నారు. మండలంలోని గంగారం గ్రామంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బురద రోడ్డుపై ప్రజలతో కలిసి వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మంత్రి వివేక్‌వెంకటస్వామి ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి నాలుగు నెలలు గడుస్తున్నా ఇంత వరకు రోడ్డు నిర్మాణ పనులను ప్రారం భించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారం రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర రాజశేఖర్‌గౌడ్, నాయకులు బాపు, మంత్రి రామయ్య, నాగేశ్వర్‌రావు, వెంకటేష్, రాజబాపు, రాజన్న పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

దండేపల్లి జూన్ 26 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలంలోని రాష్ట్రీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆర్‌అండ్‌బీ డిఈ జగదీష్ ,లక్షెట్టిపేట సీఐ రమణమూర్తిలు పేర్కొన్నారు. గురువారం దండేపల్లి మండలంలోని అక్కడక్కడ జరిగే రోడ్డు ప్రమాదాల ప్రదేశాలను వారు గుర్తించారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. అతి వేగం, అజాగ్రత్తగా వాహనాలు నడపకూడదన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రమాదాలు జరిగే ప్రదేశాల రహదారుపై స్పీడ్ బేక్, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావదన్నారు. వారి వెంటనే దండేపల్లి ఎస్సై తాహసీనోద్దీన్ ఆర్‌అండ్‌బీ ఏఈ సునీల్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

శనగకుంట చెరువుకు హద్దులను ఏర్పాటు చేయాలి

చెన్నూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరులోని శనగకుంట చెరువుకు హద్దులు ఏర్పాటు చేయాలని, మత్తడిని ఎత్తు పెంచాలని బీఆర్‌ఎస్ మాజీ కౌన్సిలర్ రేవెల్లి మహేష్ పేర్కొన్నారు.

గురువారం చెరువును పరిశీలించి మాట్లాడారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువును కబ్జా చేసి మట్టి పోశారని, దీన్ని వెంటనే తొలగించాలన్నారు. చెరువును కాపాడితే రైతులకు నీరందడంతో పాటు మత్స్యకారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మొదటి లెవల్ కూడా సమానంగా ఉండేలా చూడాలన్నారు. స్థానిక మంత్రి వివేక్‌వెంకటస్వామి చెరువును అభివృద్ధి చేయాలని, కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, తిరుపతి, సురేష్, రవి, ప్రశాంత్‌రెడ్డి, రాజశేఖర్, భారతి, బన్నీ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కాసిపేట, జూన్26 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకలను జులై 7న ప్రతి పల్లెలో పండగ వాతావరణంలా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు గురువారం సోమగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగునేల మీద అనేక ఉద్యమాలు జరిగాయి. కానీ బడుగు, బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలకు అందించిన ఘనత ఎమ్మార్పీఎస్‌కే దక్కుతుందన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం వల్లనే మాదిగ ఉప కులాలకు రావాల్సిన వాటా ఎస్సీ వర్గీకరణతో సాధించామన్నారు. కాబట్టి ప్రతి గ్రామంలో జెండాలను ఎగురవేసి వేడుకలను నిర్వహించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ, నాయకులు జిల్కర శంకర్, లక్ష్మణ్, దాసరి శంకర్, లంక లక్ష్మణ్, దాసరి రాజయ్య, గొడిశెల బీమయ్య పాల్గొన్నారు.

జలశక్తి అభియాన్ పనుల పరిశీలన



నీటికుంటను పరిశీలిస్తున్న అధికారులు

కోటపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలో జలశక్తి అభియాన్ కింద చేపట్టిన పనులను గురువారం కేంద్రం బృందం అధికారులు పరిశీలించారు. నక్కలపల్లి, కోటపల్లితో పాటు పలు పంచాయతీల్లో చేపట్టిన 74 పనులను వారు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత, నిధుల ఖర్చు, నీటి నిల్వ, గ్రౌండ్ వాటర్ పెరుగుదల, రెయిన్ వాటర్ హార్వెస్టర్ తదితర అంశాలపై పరిశీలన జరిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు సైంటిస్టు కె. రాంబాబు, ఇన్‌చార్జి నోడల్ అధికారి సదానందం, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్, డీఆర్‌పీ రాజ్‌కుమార్, డీపీసీ సత్యనారాయణ, ఉపాధి హామీ అధికారులు మధు, ఏపీవో వెంకటేష్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలి

బండి సదానందం యాదవ్



కార్యవర్గ సమావేశానికి హాజరైన బండి సదానందం యాదవ్

మందమర్రి టౌన్, జూన్ 26(ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని శుభం ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బండి సదానందం యాదవ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యాదవులకుమంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. మూడు ఎమ్మెల్సీలను, కార్పొరేషన్ చైర్మన్‌లు ఇవ్వాలని, దేవాదాయ పరిధిలో ముఖ్యంగా మల్లన్న స్వామి దేవస్థాన చైర్మన్ పదవి యాదవులకు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాలకు సంబంధించి మల్లెత్తుల నరేష్, కోట రాజన్న, బండి శివకుమార్, గోపి, రాకేష్, సతీష్, యాదవులు పాల్గొన్నారు.

యాంటీడ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రాం

హాజీపూర్, జూన్26 (ఆంధ్రజ్యోతి): హాజీపూర్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం పోలీసు పరిధిలోని వేంపల్లి, ఎస్‌ఆర్‌ఆర్ జూనియర్ కళాశాల, ఎస్‌ఆర్‌కే ఎం నర్సింగ్ కళాశాలలో యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఆర్ట్‌పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, కాంపిటీషన్‌లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఎస్‌ఐ స్వరూపరాజు కళా శాల యాజమాన్యంతో కలిసి బహుమతులు అందజేశారు.యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా నిలువాలని విజ్ఞప్తి చేశారు.

మత్తు పదార్థాల నియంత్రణ అందరి బాధ్యత

బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

తాండూర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మత్తు పదార్థాల నియంత్రణ అందరి బాధ్యత అని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పేర్కొన్నారు. గురువారం తాండూర్ మండల కేంద్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు, ప్రజలు ప్రతి ఒక్కరు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. సీఐ కుమారస్వామి, ఎస్‌ఐ కిరణ్ కుమార్, సౌజన్య, ఎంఈవో మల్లేశం, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

చెన్నూరు : చెన్నూరు పట్టణంలో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీని విద్యార్థులతో కలిసి నిర్వహించారు. పట్టణ సీఐ దేవేందర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమ శిక్షణతో చదువుకోవాలన్నారు. విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

నెన్నెల : యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నెన్నెల ఎస్సై ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాస్, హెచ్‌ఎం చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది, టీచర్లు పాల్గొన్నారు.

కాసిపేట: కాసిపేట జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వరి మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు బానిసై విలువైన జీవితాన్ని కోల్పోతున్నారు. కాబట్టి యువత ఎవరు కూడ చెడు వ్యసనాలు మత్తు పదార్థాలకు బానిసకావద్దన్నారు. తహసీల్దార్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, లెక్చరర్స్ పాల్గొన్నారు.

జన్నారం: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్‌ఐ అనూష ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఐ అనూష, ఎంఈవో విజయ్ కుమార్‌తో పాటు పోలీసు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ : యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని శ్రీరాంపూర్ ఎస్‌ఐ సంతోష్ అన్నారు. యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో భాగంగా గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. శ్రీరాంపూర్‌లో ఐటీఐ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

భీమారం : విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భీమారం ఎస్‌ఐ శ్వేత పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల అవగాహన వారోత్సవాల సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పోలీసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏసీపీ రవికుమార్

బెల్లంపల్లి: యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రభుత్వ జూనియర్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ క్రిష్ణవేణి అన్నారు. కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ మారకద్రవ్యాల భారినపడవద్దని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చెన్నూరులో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు




నెన్నెలలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



భీమారంలో మానవహారం చేస్తున్న పోలీసులు, విద్యార్థులు



సీఎంఆర్ రికవరీ ఎప్పుడు..?



- జిల్లాలో రూ. కోట్లలో పేరుకు పోయిన బకాయిలు
- రైస్ మిల్లర్లపై అధికారులు సీరియస్
- ఆర్ఆర్ చట్టం అమలు చేసినా ఫలితం శూన్యం
- కుటుంబ సభ్యుల ఆస్తుల జప్తునకు సన్నాహాలు

మంచిర్యాల, జూన్26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందజేసిన ధాన్యాన్ని మరాడించి బియ్యంగా మార్చి తిరిగి అప్పగించడంలో రైస్ మిల్లర్లు తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు. నిర్ణీత గడువు ముగిసినప్పటికీ లక్ష్యం మేరకు సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) ఇవ్వని మిల్లులపై చర్యలకు అధికార యంత్రాంగం సన్నద్ధం అవుతోంది. ఆయా సీజన్లలో పౌరసరఫరాల శాఖ అధ్వర్యంలో ధాన్యం కేటాయించిన మిల్లులు సకాలంలో బియ్యం అందించాలని మిల్లర్లకు ఆదేశాలు ఇస్తున్నా పట్టించుకోకపోవడంతో కఠిన చర్యలకు ప్రభుత్వం సిద్ధం అవుతోంది. గత సెప్టెంబరు 30 లోపు బియ్యం అప్పగించాలని ప్రభుత్వం హెచ్చరించినా మిల్లర్ల నుంచి స్పందన రాలేదు. కడపటి సంవత్సరం వానాకాలం సీజన్‌కు సంబంధించి ఖచ్చితంగా మిల్లర్ల నుంచి బియ్యం తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నుంచి జిల్లా అధికారులకు ఆదేశాలు ఉన్నాయి. చాలా మంది మిల్లర్లు పలు కారణాలు చెబుతూ దాటవేసే ప్రయత్నం చేయడంతో అధికారులు ప్రత్యక్ష చర్యలకు పూనుకున్నారు.

కేసులు నమోదవుతున్నా మారని తీరు...

సీఎంఆర్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్న మిల్లర్లపై జరిమానాలు, కేసులు విధిస్తున్నా వారి తీరు మారడం లేదు. ప్రతీ సీజన్‌లో ప్రభుత్వమే రైతుల నుంచి మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరుపుతోంది. ఈ ధాన్యాన్ని జిల్లాలో ఉన్న మిల్లులకు కేటాయిస్తే మిల్లర్లు సీఎంఆర్ చేసి తిరిగి అందించాలి.

సీజన్ల వారీగా మిల్లర్లకు కేటాయించిన ధాన్యం, తిరిగి ఇవ్వాల్సిన బియ్యం వివరాలు మెట్రిక్ టన్నుల్లో....

సంవత్సరం	సీజన్ ధాన్యం	ఇవ్వాల్సిన	బియ్యం	పెండింగ్
2022-23	ఖరీఫ్	40470.78	7308.583	2217.552
2022-23	రబీ	92169	26449	6716
2023-24	ఖరీఫ్	139664	94057	39473
2023-24	రబీ	85266.520	57748	33600

బియ్యాన్ని ఎఫ్‌సీఐ నుంచి రాష్ట్ర పౌరస రఫ రాల శాఖకు అప్పగిస్తే రేషన్ షాపుల్లో లబ్దిదారులకు పంపిణీ చేస్తారు. అయితే ధాన్యం తీసుకుంటున్న మిల్లర్లు బియ్యం మాత్రం ఇవ్వడం లేదు. ఈ క్రమంలో మిల్లర్లపై క్రిమినల్ కేసుల నమోదు, రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) చట్టం అమలు చేశారు. జిల్లాలో సీఎంఆర్ బకాయిలు రూ. 130 కోట్ల పై చిలుకు ఉండగా, ఇప్పటి వరకు 20 మందికి పైగా రైస్ మిల్లర్లపై కేసులు నమోదయ్యాయి. 2021-22లో యాసంగి ధాన్యం సీఎంఆర్ ఇవ్వకుండా...

(తరువాయి 7లో)

ధాన్యం పక్కదారి...

జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లులకు అప్పగించిన ధాన్యం పక్కదారి పడుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ధాన్యాన్ని బియ్యంగా మార్చి బహిరంగ మార్కెట్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటు న్నట్లు తెలుస్తోంది. సీఎంఆర్ ఇచ్చే సమయంలో రేషన్ బియ్యాన్నే కొనుగోలుచేసి, తిరిగి అప్పగి స్తున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. తనిఖీ లో సమయంలో నిల్వలు చూపించాల్సి రావ డంతో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ సీఎం ఆర్‌గా చూపుతున్నట్లు తెలుస్తోంది. ఎఫ్‌సీఐ అధికారులు పరి శీలన సమయంలోనూ లెక్కలు చూపించకుండా తప్పించుకున్న మిల్లర్లు ఉన్నారు. గతంలో కొన్ని మిల్లుల్లో రేషన్ బియ్యం పట్టుబడటమే దీనికి నిదర్శనం. అలాగే ఒక్కొక్కరికి రెండేసి చొప్పున మిల్లులు ఉండగా, కొన్నేళ్ల ప్రభుత్వం ఇచ్చే ధాన్యంతో కోట్లకు పడగ లెత్తుతున్నారు. వీటన్నింటి పైనా విచారణ జరిపేందుకు పౌరసరఫరాలశాఖ సిద్ధపడుతోంది.

రోడ్డు భద్రత వారోత్సవాలు



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ అనూష

జన్నారం, జూన్26 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక బస్టాండ్ సమీపంలో ఎస్ఐ అనూష ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి ఈడీ జగదీశ్వర్, ఏఈ సునిల్‌లు కలిసి వాహనదారులకు రోడ్డు వారోత్సవాలపై అవగాహన కల్పించారు. రోడ్లపై వాహన దారులు వెళ్లేవారు పాటించాల్సిన నియమాలు, నిబంధనలపై వివరించారు. ప్రతిఒక్కరు రోడ్డుభద్రత నియామవళి పాటిం చాలన్నారు.కార్యక్రమలో వాహనదారులు ఉన్నారు.

ఫేక్ పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు

నెన్నెల, జూన్26 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి మండలం చాకెపల్లి గ్రామానికి చెందిన దుర్గం రవిపై గురువారం కేసు నమోదు చేశామని నెన్నెల ఎస్సై ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సీఎంపై సామాజిక మాధ్యమాల్లో రవి తప్పుడు ప్రచారం చేస్తున్నాడని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా సోషల్ మీడియాలో రవి ఫేక్ పోస్టులు పెడు తున్నాడని నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన బత్తిని బాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని చెప్పారు.

కమిటీ ఎన్నిక

మంచిర్యాలక్రైం, జూన్26(ఆంధ్రజ్యోతి): జిల్లా అత్యాపత్యా క్రీడాసంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాండ్ల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి ఉప్పలయ్య, కోశాధికారిగా దొంతుల వర్ష, ఉపాధ్యక్షుడిగా కనపర్తి రమేశ్, గాండ్ల సంతోష్, కె. దేవేదర్, డి. రాజలింగు, జాయింట్ సెక్రటరీగా పి. విశాల, ఎస్. సౌందర్య, ఎ. రమేశ్, రామకృష్ణనాయక్, ఈసీ మెంబర్లుగా కె. శ్రీనివాస్, పి. రాజేశ్, పి. రవి, గట్టు కుమార్‌లు ఎన్నుకోబడ్డారు. ఈకార్యక్రమానికి జిల్లా డివైఎస్‌వో పరిశీలకులుగా వినయ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

బెల్లంపల్లి,జూన్26(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. గురువారం సీపీఐ పార్టీ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని నేటివరకు హామీలను అమలుపరుచలేదన్నారు. హామీలను నెరవేర్చా లని డిమాండ్ చేశారు. ఆపరేషన్‌కగార్ పేరుతో కేంద్రప్రభుత్వం మావోయిస్టులపై మారణ హోమాన్ని సృష్టించడం సరైంది కాదన్నారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బెల్లంపల్లిలో బస్‌డిపో లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. అనంతరం సీపీఐ పార్టీ కార్యదర్శిగా ఎన్నికైన లక్ష్మణ్‌ను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, పట్టణ కార్యదర్శి రాజమౌళి, నాయకులు చంద్ర మాణిక్యం, తిలక్, పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి సాహూ మహారాజ్ జయంతి



ఛత్రపతి సాహూ మహారాజ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ ఐక్యవేదిక నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాలలోని బీసీ భవన్‌లో గురువారం ఛత్రపతి సాహూ మహారాజ్ 151వ జయంతి వేడుకలను జిల్లా బీసీ ఐక్యవేదిక నాయకులు ఘనంగా నిర్వహించారు. మహారాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ వర్గాలకు రిజర్వేషన్‌ల హక్కును మొదటిసారిగా 1902లో అందించిన బహుజన బాంధవుడు ఛత్రపతి సాహూ మహారాజ్ అని పేర్కొన్నారు. ఆయన చూపిన బాటలో బీసీలు ఉద్యమాన్ని కొనసాగించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్‌లను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల మల్లయ్య, నాయకులు రంగు రాజేశం, అశోక్, కొండయ్య, జయరావు, కోటిలింగం, రాజన్న, రామదాసు, అఖిల్, తిరుపతి, రాజన్న, రాజు, చరణ్‌కుమార్, ప్రశాంత్, శ్రీధరచారి పాల్గొన్నారు.

మందమర్రి టౌన్ : పట్టణంలోని రాష్ట్రీయ రహదారి జయశంకర్ చౌరస్తా వద్ద గురువారం చత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి ప్రజా సంఘాల ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ పెద్దపల్లి సత్యనారాయణ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చత్రపతి శివాజీ ప్రజాస్వామ్య వాది అని, దేశంలో తన ప్రభుత్వంలోని అన్ని కులాల వారికి రిజర్వేషన్ కల్పించిన నాయకుడని పేర్కొన్నారు. ఆ మహనీయుడు దేశ ప్రగతికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు గజ్జెల్లి లక్ష్మణ్, దాసరి రామన్న, శంకర్, లయోల కుమార్, విద్యా సాగర్, పాత వీరస్వామి, రాంటెంకి దుర్గారాజు, తాళ్లపెల్లి బాలరాజు, మామిడి పాపయ్య, సమ్మన్న, రామన్న, నేముల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అండదండలతో అనుచరుల అవినీతి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, జూన్26 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎమ్మెల్యే అండదండలతో అనుచరులు అవినీతికి పాల్ప డుతున్నారని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. గురువారం పట్టణసమస్యలు పరిష్కరించాలని, కూరగాయల మా ర్కెట్‌షట్టర్లు అర్హులకు కేటాయించాలని నాయకులతో కలిసి ధర్నా చేపట్టి మాట్లాడారు. ఎమ్మెల్యే అనుచరులు షట్టర్ల కేటాయింపులో అవినీతికి పాల్పడ్డారని అర్హులకు కాకుండా అనర్హులకు కేటాయించడం సరైంద కాన్నరు. కాంగ్రెస్ నాయకులు వారికుటుంబ సభ్యులకు, బంధువులకు కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పట్టణ సమస్యలను పరిష్కరిం చకుండా పాలనసాగించడం సిగ్గుచేటన్నారు. ఉన్నతాధికారులు కూరగాయల మార్కెట్ షట్టర్‌లలో కేటాయింపు విషయంపై విచారణ చేపట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం అధికారులను కలవడానికి వస్తే పోలీసులు అడ్డుకోవడం సరైంది కాదన్నారు.

షట్టర్ల కేటాయింపు అర్హులకు న్యాయం జరిగే వరకు బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, సుదర్శన్, సబ్బని అరుణ్, సుభాష్‌రావు, రాజశేఖర్ పాల్గొన్నారు.

సమగ్ర ఆరోగ్య శిబిరానికి స్పందన



శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల పట్టణంలోని తిలక్‌నగర్‌లోని విశ్వ బ్రహ్మణ కమ్యూనిటీ హాలులో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం సమగ్ర ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించారు. వైద్యులు అశోక్‌కుమార్, రాము, రజితలు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. హెచ్‌ఐవీ, హైపటైటీస్, మధుమేహం, రక్తపోటు పరీక్షలు జరిపారు. క్షయ అనుమానితుల వద్ద నుంచి తెమడ నమూనాలను సేకరించారు. అలాగే 45 మందిని ఎక్స్‌రే కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్, టీబీ ప్రోగ్రాంమేనేజర్ సురేందర్, మొబైల్ ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీలత, సీఓ అపర్ణ, మెప్మా అధికారులు చంద్రయ్య, సరోజ, ఏఎన్‌ఎంలు సరిత, లక్ష్మీ, స్రవంతి పాల్గొన్నారు.

యూరియా కోసం నిరీక్షణ



యూరియా కోసం నెన్నెల ఎఫ్‌పీసీ వద్ద గుంపులుగా ఉన్న రైతులు

నెన్నెల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : వర్షాలు కురిసి సాగు పనులు జోరందుకున్న వేళ రైతులను యూరియా కొరత వేధిస్తోంది. అరకొర యూరియా సరఫరా అవుతుండటంతో బస్తాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు డీలర్ల వద్ద స్టాక్ లేక పోవడంతో యూరియా కోసం నిరీక్షిస్తున్నారు. గురువారం నెన్నెల మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ (ఎఫ్‌పీసీ)కి 260 బస్తాల యూరియా వచ్చింది. తెలుసుకున్న రైతులు బస్తాల కోసం ఎగబడ్డారు. ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం నకలు తీసుకొని ఒక్కోరైతుకు మూడుబస్తాలు మాత్రమే ఇచ్చారు. బస్తాలు దొరకని వారు నిరాశగా వెనుదిరిగారు. మూడు బ్యాగులు ఏ మూలకు సరిపోతాయాని రైతులంటున్నారు. సరిపడా యూరియా సరఫరా చేయాలని కోరుతున్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి బీజేపీ కృషి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : దేశంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ గర్మిళ్ల జోన్ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్‌కుమార్ అన్నారు. ప్రధాని మోదీ 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా గురువారం మంచిర్యాలలోని కాలేజీ రోడ్డులో గల స్వామి వివేకానంద విగ్రహం వద్ద బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలను పంచి పెట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రధానిమోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నారని, మోదీ పాలనలో దేశప్రజలందరు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సత్యనారాయణ, మల్లారెడ్డి, అశోక్‌వర్ధన్, కృష్ణమూర్తి, మధుసూదన్, చిరంజీవి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలి



సమావేశంలో పాల్గొన్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన వారందరికి సంక్షేమ ఫలాలు అందించాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, పురావస్తు శాఖల మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి సమావేశంలో మంత్రి వివేకానంద, ఎంపీ నగేష్‌లతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. అధికారులు ఎలాంటి జాప్యం లేకుండా పథకాలను సమన్వయంతో అమలు చేయాల న్నారు. గ్రామస్థాయి అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం పంట పెట్టుబడి సహాయం కింద రైతుల ఖాతాల్లో నగదు జమ చేసిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి లబ్ధిదారుడికి అందించే విధంగా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుకను అందిస్తున్నామన్నారు. రైతు భరోసా పథకంలో భాగంగా జిల్లాలోని 1,52, 442 మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేశామన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలి
- బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్



ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు, మహిళా సంఘాలు

మందమర్రిటౌన్, జూన్ 26(ఆంధ్రజ్యోతి:) ప్రభుత్వం నిషేదించిన గంజాయి, గుట్కా, మత్తుపదార్థాలకు యువతి యువకులు దూరంగా ఉండాలని, మాదకద్రవ్య రహిత సమాజస్థాపనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తెలిపారు. గురువారం పట్టణంలో మాదకద్రవ్య నిర్మూలన అవగాహన ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మత్తుకు బానిసలైన చాలా మంది బంగారు భవిష్యత్‌ను కోల్పోతున్నారన్నారు. దేశ ప్రగతికి యువతే మూల స్థలంభాలనే విషయాన్ని విస్మరించవద్దని పేర్కొన్నారు. చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ మధ్య కాలంలో చాలామంది యువతి యువకులు మత్తుపదార్థాలకు అలవాటై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం దీనిపై ప్రత్యేక చర్యలు చేపడుతుందని అన్నారు. బెల్లంపల్లి డివిజన్ పరిధిలో ప్రత్యేకదృష్టి పెట్టి విక్రయిస్తున్న చాలామందిని అరెస్టు చేశామని అన్నారు. దీనికిబానిసైలన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో మార్పు తీసుకువచ్చామన్నారు. ఇలాంటి పదార్థాలు సేవించే వారు విచక్షణ కోల్పోతారని, చిన్న వయస్సులోనే చనిపోతారని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా ఈ మత్తుపదార్థాల నుండి విముక్తి కలిగించేందుకు రామగుండం సీపీ, మంచిర్యాల డీసీపీ ఆదేశాల మేరకు ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా గుట్టు చప్పుడు కాకుండా విక్రయిస్తే తమ దృష్టికి తేవాలన్నారు. మంచి సమాజ నిర్మాణంకోసం పనిచేసే ప్రతిఒక్కరు పోలీసులే అనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. బెల్లంపల్లి డివిజన్‌లో వీటిపై ఉక్కుపాదం మోపేందుకు ప్రత్యేక బృంధాలుగా ఏర్పడి ఎక్కడ కూడా విక్రయించకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ విక్రయిస్తే సమాచారాన్ని 1908కు ఫోన్ చేసి తెలపాలని కోరారు. అనంతరం పట్టణంలోని మార్కెట్ ఏరియాలో వివిధ రకాల స్లోగన్‌లతో కూడిన ఫ్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీ స్థానిక సింగరేణి పాఠశాల మైదానం వరకు కొన సాగింది. అనంతరం విద్యార్థులతో ప్రతీజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఐశశిధర్‌రెడ్డి, ఎస్సై రాజశేఖర్, జీఎం దేవేందర్, ఎస్‌వోటూ జీఎం విజయప్రసాద్, గుర్తింపు సంఘం నాయకులు సలేంద్ర సత్యనారా యణ, విద్యార్థులు పాల్గొన్నారు.

డీడీఎన్ అర్చకులకు సంక్షేమ నిధి

- అర్చక ఉద్యోగుల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి
- ట్రస్టు ద్వారా పది రకాల ప్రయోజనాలు

7

బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా తన్నీరు రమేశ్

బెల్లంపల్లి, జూన్26 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా తన్నీరురమేశ్ గురు వారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని సూ చించారు. ఎవరికి ఎలాంటి సమస్యలున్న నేరుగా కార్యాలయానికి వచ్చి కలువాలని సూచించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది బాధ్యతలు చేపట్టిన కమిషనర్‌కు శాలువాతో సన్మానించారు.

జ్వరంతో గిరిజన మహిళ మృతి

కాసిపేట, జూన్26(ఆంధ్రజ్యోతి): దేవాపూర్ పాత అంగడిబజార్ ఏరియాకు చెందిన గిరిజన మహిళ కొమురం కమల (60)జ్వరంతో మృతి చెందింది. గత మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా స్థానికంగా వైద్య సేవలందించారు. కాని జ్వరం అదుపులోకి రాకపో వడంతో గురువారం మంచిర్యాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యంకోసం కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.